بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ نَحْمَدُهٗ وَنُصَلّی عَلٰی رَسُوْلِهِ الْکَرِیْمِ وَعَلٰی عَبْدِهِ الْمَسِیْحِ الْمَوْعُوْدِ

# Summary of Friday Sermon Huzur-e-Anwar 14.08.2015 (Telugu)

**అతిథికి సౌకర్యము కలిగించుట, అతన్ని గౌరవించుట, అతన్ని ప్రతి బాధ నుండి రక్షించుట కర్యాకర్త విధి. ఎవరి గృహములలో అతిథులు వచ్చుచున్నారో వారు రాత్రి ఘడియలలో వ్యర్థ మాటలలో సమయము వృథా చేసే బదులు ఈ రోజులలో అల్లాహ్, అతని ప్రవక్త స్మ రణలో అధిక సమయము గడపవలెను. సత్కార్య మాటలు మాట్లాడుచు, సత్కార్యములను నేర్పించవలెను.**

*హజ్రత్ అమీరుల్ ముమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ 14.08.2015 తేదీన ఫ్రంక్‌ఫర్ట్ - జర్మనీలో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము*

తషహ్హుద్, తఅవ్వుజ్, తస్మియ, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ఉపదేశించిరి.

అల్లాహ్ తఆలా కృపానుసారము వచ్చే శుక్రవారము నుండి ఇంగ్లాండ్ వార్షిక సభ ప్రారంభమగును. ఇన్షాఅల్లాహ్. సభ సన్నద్ధం కొరకు కన్ని వారముల నుండి సేవకులు హదీఖతుల్ మహ్దీ వెళ్లుచున్నారు. గత వారం పది రోజుల నుండైతే యువకులు, ఇతర సేవకులు నిర్విరామంగా పని చేయుచున్నారు. అడవిలో సభకు ఏర్పాట్లు చేయుట సాధారణ విషయము కాదు. కాని మన దేశ కోణముల నుండి వచ్చే వారు, ఇంగ్లాండ్‌లోని వివిధ ప్రాంతముల నుండి వచ్చే యువకులు, ఇతర సేవకులు ఎంత నైపుణ్యతతో పని చేయుదురనగా దీని ఉదా॥ ప్రపంచములో మరెక్కడా కనిపించదు, ఏ సంస్థలో దీనిని మనము చూడలేము. అల్లాహ్ తఆలా కృపానుసారము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం బైఅత్‌లో చేరిన తర్వాత యువకులలో, పని చేసేవారిలో అల్లాహ్ తఆలా ఈ స్ఫూర్తిని కలిగించెను. వర్షమైనా, ఎండైనా లెక్క చేయకుండా ఈ యువకులు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం జారీ చేసిన సభకై అనుక్షణం నిస్వార్థముగా పని చేయుచున్నారు, సన్నాహాలు చేయుచున్నారు. అనంతరం సభ రోజులలో ఇంకా వేలాది సేవకులు అతిథుల సేవకై, సభను విజయవంతముగా నిర్వహించుటకు తమ సేవలను అందించుటకు ముందుకు వత్తురు. తరువాత ఈ పనిని ముగించుటకు, మొత్తం సామాగ్రిని సురక్షితముగా తరలించుటకు చాలా సమయము పట్టును. ఈ పనిచేయుచున్న లేదా ఇన్షాఅల్లాహ్ వచ్చేవారిలో పురుషులు, స్త్రీలు కూడ యున్నారు, బాల, బాలికలు కూడ యున్నారు, పిల్లలు, వృద్ధులు కూడ యున్నారు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అతిథుల సేవకై ఈ అసాధారణ స్ఫూర్తి నేడు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం స్థాపించిన సంస్థలో తప్ప మరెక్కడా కనిపించదు. ఈ పశ్చిమ దేశములలో ఒకరిద్దరు తప్ప అందరి ఉద్దేశము ఇహం సంపాదించుట, ఇహలోక మాటలలో నిమగ్నమగుటయే ప్రధానం. కాని అక్కడే అహ్మదీయులు విధేయతతో నిస్వార్థ సేవ చేయుచున్నారు. కనుక ఈ సేవకులను అల్లాహ్ తఆలా గొప్పగా ఏర్పాట్లు చేయుటకు అనుగ్రహించుటయే కాక సదా ప్రతి నష్టము, కష్టము, బాధ నుండి రక్షించాలని మనము వరుసాగా దుఆ చేయవలెను.

సంప్రదాయము ప్రకారము నేనిప్పుడు సేవకుల కొరకు ఆతిథ్యము గురించి కొన్ని సూచనలు చేయుదును. ఇది అనివార్యము కూడ. నేను చెప్పినట్లు నిస్సందేహముగా సేవకులందరు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అతిథులకు తమ సర్వశక్తులతో శ్రద్ధగా సేవలు చేయుదురు. కాని కొందరు క్రొత్తగా చేరేవారున్నారు, కొందరు పిల్లలు మొదటి సారి సేవలందించుచున్నారు, పాత సేవకులకు కూడ గుర్తు చేయుటకు ఆతిథ్యము గురించి ఇస్లామ బోధన, ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పవిత్ర ఆదర్శమును, వారి సత్యమైన దాసుని నడవడి, ఉపదేశములను కూడ మీ ముందు పెట్టుట, స్మరించుకొనుట అనివార్యము. తద్వారా ఆతిథ్యములో ఉత్తమోత్తమ

ఉదా॥ను నెలకొల్పవచ్చును. ఆతిథ్య ప్రాముఖ్యతను మనకు తెలుపుచు అల్లాహ్ తఆలా పవిత్ర ఖుర్ఆన్‌లో హజ్రత్ ఇబ్రాహీమ్ అలైహిస్సలాం అతిథులను ప్రస్తావించెను. హజ్రత్ ఇబ్రాహీమ్ అలైహిస్సలాం అతిథులు రాగానే వెంటనే వారికి స్వాగతం పలికి, శాంతి ప్రార్థనలు చేసిన తరువాత మొదటగా వారి కొరకు ఆహారము ఏర్పాటు చేయించిరి. హజ్రత్ లూత్ అలైహిస్సలాం అతిథుల పట్ల వారికి కలిగిన వ్యాకులత ఏమనగా నా జాతి ప్రజలు వీరికి నష్టము కలిగించకూడదు. అనగా అతిథుల రక్షణ వ్యాకులత కలిగెను. కనుక అతిథి బాధను గ్రహించవలెను, అతిథికి బాధ కలుగుట ఆతిథ్యమిచ్చిన వానికి అవమానమను గుణపాఠము దీనితో కలుగును. ఆతిథి బాధ విస్మరించదగినది కాదు. అతిథికి బాధ కలిగినచో ఇది ఆతిథ్యమిచ్చిన వానికి అవమానముకరము, సిగ్గుచేటగును. అందుకే అతిథి మార్యద గురించి ఇస్లాం ఎంతో ఆదేశించెను. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అసాధారణ విశిష్టతలు హజ్రత్ ఖదీజా రజియల్లాహు తఆలా అన్‌హాకు కనిపించిన వాటిలో ఒక దానినిట్లు ప్రస్తావించిరి. మీలో ఆతిథ్య విలువలు ఉన్నత స్థాయికి చేరినందున అల్లాహ్ తఆలా తమరినెట్లు వృధా చేయును. వారి సల్లల్లాహు అలైహి వసల్లం జీవితములో 1,2,5,10,100 కాదు అంతకంటే ఎక్కువ ఉదా॥ ఇటువంటి సంఘటనలు గలవు. వారి ఆతిథ్య, గొప్ప ఉదాహరణలు గలవు. అనంతరం వారి అనుచరులకు, సమాజమునకు పద్ధతులు నేర్పిరి. ఏ విధముగా అసాధారణ త్యాగములు చేసిరో ఆశ్చర్యము కలిగించు అనుచరుల సంఘటనలు కూడ గలవు. అల్లాహ్ తఆలా కూడ వారి ఆతిథ్యములో ఎలా శుభము కలిగించేదో, మెచ్చుకునేదో తెలియును. అతిథులు వచ్చినప్పుడు ప్రతి ఒక్కరికి కొందరు అతిథులనిచ్చి తమ భాగములో కూడ కొందరిని వుంచుకొని వారికి మర్యాదలు చేసేవారు. ఒక సందర్భమున ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం భాగములో వచ్చిన అతిథులలో నేను కూడ యుంటినని ఒక అనుచరుడు అబ్దుల్లాహ్ బిన్ తుహ్ఫ అనిరి. వారు మమ్ములను తమ వెంట తమ ఇంటికి తీసుకెళ్ళిరి. భుజించడానికి ఇంట్లో ఏమైనా యున్నదా అని హజ్రత్ ఆయిషా రజియల్లాహు తఆలా అన్‌హాను అడిగిరి. నేను మీ కొరకు కొంత ఆహారము వుంచినానని అనిరి. ఆ రోజు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉపవాసముండిరి. ఉపవాసము విడుచుటకు కొంత ఆహారముండెను. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశముతో హజ్రత్ ఆయిషా (రజి) దానిని ఒక పాత్రలో వేసి తీసుకొచ్చిరి. దానిలో నుండి కొంత వారు తీసుకొనిరి. అనగా రుచి చూచిరి లేదా ఒక్క బుక్క తీసుకొనిరి. అనంతరం బిస్మిల్లాహ్ చదివి భుజించండని అతిథులతో అనిరి. మేమందరము దానిని చూడకుండా పుష్టిగా భుజించితిమి. త్రాగుటకు ఏమైనా యున్నదా అని వారడిగిరి. త్రాగుటకు యున్న కొంచెం తీసుకొని రాగా వారు దానిలో నుండి కొంత త్రాగి బిస్మిల్లాహ్ చదివి త్రాగండని అనిరి. అనంతరం దానిని మేము చూడకుండా త్రాగితిమి. మేమందరము పుష్టిగా త్రాగితిమి.

ఇవి వారి అతిథి మర్యాదలు. వారు సల్లల్లాహు అలైహి వసల్లం ముందుగా ఎందుకు భుజించిరనగా భుజించిరనలేము, రుచి చూచిరనగా వారి దుఆ వలన అందులో శుభము అందరికి సరిపోవలెనని అలా చేసిరి. అందరికి సరిపోయినది కూడ. ఇదే విధముగా వారి దుఆల భోజనములో శుభము కలిగి అధికమైన సంఘటనలు డజన్ల కొద్ది గలవు. ఏ విధముగా కొద్ది ఆహారముతోనే అందరు పుష్టిగా భుజించిరో తెలియును. కొన్ని సార్లు కొందరు అతిథులు ఇబ్బందికర స్థితిని కలిగింతురు. ఆతిథ్యమిచ్చినవారు సహనము కోల్పోవుదురు. కాని ఇటువంటి స్థితిలో కూడ ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎంత గొప్ప, విచిత్రమైన ఉదా॥ నెలకొల్పిరి. వారు చూపిన ఆదర్శము వలన వారి అనుచరుల జీవితములలో కూడ అతిథుల కొరకు త్యాగములిచ్చే ఉదా॥ కనపడును. ఒక సంఘటన సాటిలేనిది. దానిని ఎప్పుడు చదివినా ఒక నూతన ఉత్సాహము కలుగును. ఒక అనుచరుడు అతిథి కొరకు తన పిల్లలను మభ్యపెట్టి, బుజ్జగించి పడుకోబెట్టెను. స్వయముగా కూడ ఆకలితో యుండిరి. కాని అతిథికి ఏర్పడకుండా జాగ్రత్త పడిరి. మరుసటి రోజు ఆ అన్సారి ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సభకు హాజరైనప్పుడు వారు చిరునవ్వు చిందించి ఇట్లనిరి. మీరు ఈ ఉపాయముతో అతిథికి భోజనము తినిపించినందున అల్లాహ్ తఆలా కూడ హాస్యించెను. అల్లాహ్ తఆలాకు ఈ ఆతిథ్యము ఎంత నచ్చెననగా దీనిని ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి

వసల్లంనకు కూడ తెలిపెను. ఈ అనుచరులు తమపైనే కాకా తమ పిల్లలపై కూడ అతిథులకు ప్రాధాన్యతనిచ్చేవారు. నిశ్చయముగా ఇటువంటి వ్యక్తులు అల్లాహ్ తఆలా ప్రసన్నతను పొంది రెండు లోకాల వరములకు వారసులగుదురు. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదర్శమును చూచి, వారి బోధన వలన అనుచరులలో ఈ స్ఫూర్తి కలిగినది.

ఒక హదీసులో ఇట్లు గలదు. అల్లాహ్ తఆలా, ప్రళయ దినమును విశ్వసించు వ్యక్తి మంచి మాటను పలుకవలెను లేదా మౌనముగా యుండవలెను. అల్లాహ్ తఆలా, ప్రళయ దినమును విశ్వసించు వ్యక్తి తమ పొరుగువారిని గౌరవించవలెను. అల్లాహ్ తఆలా, ప్రళయ దినమును విశ్వసించు వ్యక్తి తమ అతిథిని గౌరవించవలెను. ఎవరి గృహములలో అతిథులు వచ్చుచున్నారో వారు రాత్రి ఘడియలలో వ్యర్థ మాటలలో సమయము వృథా చేసే బదులు ఈ రోజులలో అల్లాహ్, అతని ప్రవక్త స్మరణలో అధిక సమయము గడపవలెను. సత్కార్య మాటలు మాట్లాడుచు, సత్కార్యములను నేర్పించవలెను. తమ ప్రవర్తనలను, గొప్ప స్థాయికి చేర్చవలెను, రాత్రి లేదా పగలు ఖాళీగా కూర్చొని యున్నప్పుడు ఇతర విషయాలను మాట్లాడుచు యుండే బదులు ధార్మిక విషయములను మాట్లాడవలెను. దీని ప్రభావము కూడ అతిథులపై పడును. అనుచరులు ఈ విషయమును అర్థము చేసుకొనిరి. నేను ఉదహరించిన విధముగా వచ్చినటువంటి బృందములోని అతిథుల హక్కు వారు చెల్లించిరి. మంచి వసతులు ఏర్పాటు చేసి, మంచి భోజనము వడ్డించిరి. అటులనే వారి ఆధ్యాత్మిక, ధార్మిక, విద్యా అవసరాల హక్కు చెల్లించుటకు కృషి చేసిరి. తరువాత వారు తమ గృహములకు వెళ్ళినప్పుడు ఉత్తమ రీతిలో తమ వారిని సంస్కరించి, తమ ప్రాంతములో ఇతరులకు ఇస్లాం సందేశము అందించగలరు.

మన వ్యవస్థలో కూడ ప్రచారము కొరకు బృందములు గలవు. సభ రోజులలో దీని బృందములు ఏర్పడును. వివిధ జాతులతో, బృందములతో రాత్రి సమావేశములు ఏర్పాటగును. తమ వారికి, ఇతరలకు ఈ ఆధ్యాత్మిక ఆహారము వడ్డించుట సేవకుల కర్తవ్యము. వారి ఆచరణ ఉదా॥లు, వారి మాటలు కూడ ఆతిథ్యములో భాగమని గుర్తుంచుకోగలరు. ఈ కాలములో ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నిజమైన దాసుడు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఏ విధముగా మనకు అతిథ్య ఉదాహరణలు చూపిరి, ఎలా శిక్షణనిచ్చిరి అను పలు ఉదా॥ లను తెలుపెదను.

అతిథి గౌరవము గురించి ఒక సంఘటన గలదు. ఒక సారి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బైఅత్‌లో చేరిన ఒక అనుచరుడు ఖాదియాన్ వచ్చెను. శిష్యరికము వలన వారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం పాదములను నొక్కడం మొదలు పెట్టిరి. ఇంతలోనే తలుపు లేదా కిటికీ వద్ద ఒక హిందూ మిత్రుడు పిలిచెను. నేను కిటికీ తెరుచుటకు నిలబడితిని, కాని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వేగముగా లేచి వచ్చి తలుపు తీసిరి. మీరు మా అతిథులు. అతిథిని గౌరవించవలెనని ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశించిరి. ఇక్కడ రెండు స్థితులు గలవు. శిష్యరికము వలన పాదములు నొక్కుటకు అనుమతించిరి. అతిథి మర్యాదలో భాగంగా తమ యజమాని, నాయకుని ఆదేశము మేరకు వచ్చిన అతిథిని గౌరవించిరి, వచ్చిన వ్యక్తి గౌరవము కొరకు స్వయముగా లేచి తలుపు తెరిచిరి.

మరో సంఘటనను హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ (రజి) గారిట్లు తెలిపిరి. చాలా సత్యస్వభావికులు, నిరాడంబరులు అయిన ఒక అహ్మదీ సేఠ్ గులాం నబీ గారు పిండీలో దుకాణము నడిపేవారు. నాకు వారిట్లు తెలిపిరి. ఒక సారి మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో భేటి అగుటకు నేను ఖాదియాన్ వెళ్లితిని. చలి కాలము పైగా కొంత వర్షము కూడ పడుచుండెను. నేను సా॥ ఖాదియాన్ చేరుకొంటిని. రాత్రి భోజనము చేసి నేను నిద్ర పోయినాను. చాలా రాత్రి గడిచినది. ఎవరో నా తలుపు కొట్టిన శబ్దము వచ్చెను. నేను లేచి తలుపు తెరిచి చూడగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం నిలబడి యున్నారు. వారి ఒక చేతిలో వేడి పాల గ్లాసు మరో చేతిలో దీపము యుండెను. నేను హుజూర్‌ను చూచి ఆందోళనకు గురైతిని. కాని హుజూర్ ఎంతో ఆప్యాయతతో ఇట్లనిరి. ఎవరో పాలు పంపించిరి. మీకివ్వాలని నేను భావించితిని. ఈ పాలను త్రాగండి, మీకు పాలు త్రాగే అలవాటు

యున్నది కావచ్చును. సేఠీ గార్టిట్లనేవారు. నా కన్నీరు ప్రవహించెను. సుబ్‌హానల్లాహ్ ఎంతటి ప్రవర్తన. దైవ సందేశహరుడు తమ సేవకుల సేవలో ఎంత ఆనందము పొందుచు కష్టపడుచున్నారు.

కొన్ని ప్రత్యేక ప్రాంతముల ప్రజల కొరకు వారు విడిగా ఆహారము సిద్ధము చేయించేవారు. కాని ఎక్కువ ఇబ్బందులు తలెత్తకుండా సభ రోజులలో ఏర్పాట్లకు అసాధ్యమని ఒకే రకమైన ఆహారము వండించేవారు. కాని నేడు అల్లాహ్ తఆలా కృపానుసారము వారి సంస్థ చాలా అనుభవము పొందినది. సేవకులున్నారు, వసతులున్నాయి. పెద్ద పెద్ద ఏర్పాట్లు కూడ సులభముగా చేయగలుగును. అందుకే సభ ఏర్పాట్లలో భాగముగా ఒక సాధారణ ఆహారము ఏర్పాటగును. ఇతర ప్రత్యేక అతిథుల కొరకు, రోగుల కొరకు విడిగా కూడ ఆహారము సిద్ధము చేయబడును. ఇందులో ఎలాంటి ఇబ్బంది గాని అభ్యంతరము గాని లేదు, యుండకూడదు కూడ. ఆహారము విడిగా ఎందుకు వండుచున్నారని కొందరు అనవసరముగా ప్రశ్నింతురు. ఇటువంటి వారు కూడ పెద్ద మనసుతో వ్యవహరించవలెను.

వారి కాలములో మరొక్క సారి అతిథులకు సరిగ్గా ఆహారము లభించలేదు. సిబ్బంది పొరపాటు వలన వారికి ఆహారము అందలేదు. అతిథులకు సరియైన రీతిలో మర్యాదలు అందలేదని అల్లాహ్ తఆలా వారికీ విషయము తెలిపెను. కనుక వారిట్లనిరి. రాత్రి సత్రములో సక్రమంగా సేవలందించలేదని అల్లాహ్ తఆలా నాకు తెలిపెను. తమ వారైన కొందరికి ఆహారము ఇచ్చినారు, తమ వారు కాని కొందరికి ఇవ్వలేదు లేదా సరిగ్గా సేవ చేయలేదు. ఈ కారణము వలన సత్రములోని సిబ్బందిని ఆరు నెలల వరకు తీసివేసిరి కూడ. సహనశీలురైనను శిక్ష కూడ ఇచ్చిరి. అతిథులకు సరిగ్గా మర్యాదలు చేయనందున సిబ్బందిని శిక్షించి తమ యెదుట ఏర్పాట్లు చేయించిరి. అందుకే అతిథి శాఖ చాలా జాగ్రత్తగా వ్యవహరించవలసిన అవసరము గలదు. ఎవరికి ఏ విధముగా కూడ ఇబ్బంది కలుగకూడదు. సభ ఏర్పాట్లలో అతిథి శాఖ చాలా కీలకమైనది. అతిథి శాఖ క్రింద అనేక విభాగములు గలవు. అతిథి శాఖ సరిగ్గా యున్నచో ఇతర చిన్న చిన్న ఏర్పాట్లు అయినందున వాటంతట అవే సరిదిద్దుకొనును. అతిథి బ్యాజ్ తగిలిన వారే కాక ఇతర ప్రతి విభాగమునకు చెందిన వారు అతిథి మర్యాదలో పాల్గొనవలెను. ప్రతి విభాగము అతిథికి మర్యాదలు అందించుట, అతన్ని గౌరవించుట, ప్రతి బాధ నుండి దూరముంచుట తప్పనిసరి. సేవకులందరు ఉత్తమ రీతిలో తమ తమ బాధ్యతలను నిర్వర్తించుటకు అల్లాహ్ తఆలా అనుగ్రహించుగాక! సభ కూడ అన్ని విధాలా విజయవంతమగుగాక! (ఆమీన్)

ఖుత్బా జుమా చిరవలో గౌ॥ కమాల్ ఆఫ్తాబ్ తండ్రి రఫీక్ ఆఫ్తాబ్ గారి సత్‌ప్రస్తావన చేసి, వారి సేవలను, సద్గుణములను తెలిపిరి. 7 ఆగస్టు 2015 తేదీన లెకూమియా వ్యాధితో 33 సం॥ల వయసులో వీరు మృతి చెందిరి. اناللهوانااليهراجعون వీరు సేఠ్ అల్లాహ్ దత్తా సహాబి (రజి) గారి మునిమనుమలు.

గౌ॥ నయీమ్ ఈవాన్ తండ్రి ముష్తాఖ్ ఈవాన్ ఆఫ్ జర్మని 36 సం॥ల వయసులో రాయిన్ నదిలో మునగి మృతి చెందిరి. వారితో పాటు 12 సం॥ల వయసు గల వారి కుమారుడు కూడ మృతి చెందెను. తండ్రి, కొడుకులిద్దరు మృతి చెందిరి. اناللهوانااليهراجعون హుజూర్ వీరి సేవలను, సద్గుణములను ప్రస్తావించి, పరోక్ష అంత్యక్రియ ప్రార్థన చదివింతునని ప్రకటించిరి. అల్లాహ్ తఆలా వారిని క్షమించుగాక!, వారి స్థాయిని అల్లాహ్ తఆలా పెంచవలెనని, మిగిలిన వారికి ధైర్యము కలుగవలెనని, వారి కూతుర్లకు స్వయముగా సంరక్షకుడు కావలెనన దుఆ చేసిరి. ✡ ✡ ✡

*Summary: Majlis Ansarullah Bharat, Translation: Hafiz Syed Rasool Niyaz, For Telugu Desk*
*From: Nazarath Nashr-O-Isha'ath, Qadian, Distt:Gurdaspur, Pin:143516, Punjab*

BOOK POST (PRINTED MATTER)

To,

..................................................................

..................................................................

..................................................................